# గణిత శాస్త్రం స్వభావం - ప్రాముఖ్యత

1. "Mathematics" అనే పదం ఏ భాష నుంచి ఉద్భవించింది?

జ. గ్రీకు

2. ''గణ్'' అంటే?

జ. లెక్కించడం

3. గణితం తర్కంతో సమానమని అన్నదెవరు?

జ. బెర్ట్రాండ్ రసెల్

4. అనిశ్చిత విషయాలను బహిర్గతపరచి నిశ్చిత విషయంగా అందించేది?

జ. గణిత శాస్త్రం

5. సహజ సంఖ్యల నిర్మాణంపై గణితం ఆధారపడి ఉంటుందనే వాదం?

జ. సహజ జ్ఞాన వాదం

6. ''ఆత్మ ఉత్తమోత్తమమైన అభ్యాసం, ప్రపంచ వృత్తులన్నింటిలో ఇది చక్కనిది'' గణితం అని తెలియజేసినవారు?

జ. పాస్కల్

7. రకరకాల గణితాంశాలను పరిశీలించి వాటి వ్యత్యాసాలను, సంబంధాలను విశ్లేషించి ఒక విషయ నిర్ధారణ చేయడం?

జ. ఆగమనాత్మక హేతువాదం

8. ''ఆవశ్యకత, పర్యవసాలను ఊహించే విజ్ఞానమే గణితం'' అని తెలియజేసినవారు?

జ. బెంజిమన్ పీర్స్

9. కొన్ని స్వాభావిక నియమాలు, సూత్రాలు, సాధారణీకరణాల ఆధారంగా విషయ నిర్ధారణ చేయడం?

జ. నిగమనాత్మక హేతువాదం

10. గణితానికి సంబంధించి ప్రత్యేకమైన అంశం కానిది?

జ. ఉన్నత స్థాయికి ఉపకరణ

11. తార్కిక వాదాలను వివరించే గ్రంథం?

జ. ప్రిన్సిపియా మాథమేటికా

12. మొట్టమొదటి మహిళా శాస్త్రవేత్తగా గుర్తింపు పొందిందెవరు ?

జ. హైపాటియా

13. ఎవరి అభిప్రాయం ప్రకారం గణితం అంటే పరస్పర సంగతాలైన స్వీకృతాల నుంచి తప్పనిసరిగా ఉత్పన్నమయ్యే ఫలితాల సమగ్ర చర్చ?

జ. బెర్ట్రాండ్ రసెల్

14. సహజజ్ఞాన వాదాన్ని అనుసరించి గణితం అనేది?

జ. నిర్మాణాత్మక ప్రక్రియ

15. ''ప్రిన్సిపియా మాథమేటికా'' గ్రంథ రచయితలు?

జ. బెర్ట్రాండ్ రసెల్ – ఎ.ఎన్. వైట్‌హెడ్

16. సత్యం కంటే నిరూపణత్వం బలహీనమైనదని అన్నదెవరు?

జ. కర్ట్‌గొడెల్

17. ''విజ్ఞాన శాస్త్రం కంటే మిన్న అయినది, అద్భుతమైనది, మానవుడికి నిత్య జీవితంలో ఎంతో ఉపయోగపడేది, ప్రశంసనీయమైనది, ప్రదర్శించదగినదే గణితం'' అని అన్నదెవరు?

జ. బెంజిమన్ ఫ్రాంక్లిన్

18. గణితాన్నంతా వడపోసి స్వీకృతాలుగా రాబట్టడమే గణిత తర్కం ధ్యేయమనడం అర్థం లేనిది అనే భావన ఏ పద్ధతికి చెందింది?

జ. అసంపూర్ణ సిద్ధాంత ప్రవచనం

19. సహజ జ్ఞాన వాదాన్ని ప్రచారం చేసిందెవరు?

జ. లియోపాడ్ క్రొనేకర్

20. సాంప్రదాయక వాదాన్ని వివరించే గ్రంథం?

జ. గ్రండ్లా గెన్‌డెర్ మేథమేటికా

21. 'సాధారణ గణితపు గణనీయమైన అంశాలన్నింటిని పూర్తిగా సాంప్రదాయక భాషలో సాధించే యత్నం' అనేది ఏ వాదం?

జ. తార్కిక వాదం

22. 'గ్రండ్లా గెనెడెర్ మాథమేటికా' అనే గ్రంథ రచయిత?

జ. డేవిడ్ హిల్‌బర్ట్

23. ''గణితాన్ని దాని చరిత్ర నుంచి విడగొట్టే ప్రయత్నం వల్ల గణితం నష్టపోయినంతగా ఏ శాస్త్రం నష్ట పోదని నేను దృఢంగా చెప్పగలను' అని అన్నదెవరు?

జ. W గ్లైషర్

24. గణిత స్వభావం కానిది?

జ. కచ్చితమైన ఆలోచనా సరళిపై ఆధారపడదు.
ఫలితాలు సరైనవో కావో తెలుపదు.
గణితశాస్త్ర ఫలితాలు సరైనవిగా మాత్రమే ఉంటాయి.

25. మానవ నాగరికతకు అద్దంగా భావించే శాస్త్రం?

జ. గణిత శాస్త్రం

26. విద్యార్థులకు గణితాన్ని దాని చరిత్రతో కలిపి బోధించడం వల్ల గణిత భావనల అవగాహన మెరుగవుతుంది అనే ఫలితాలపై పరిశోధన చేసిన శాస్త్రవేత్త?

జ. డి. స్టాండర్

27. గణిత స్వభావం తెల్పండి?

జ. పొదుపైన భాషతో ఉంటుంది.

కచ్చితమైన, లోతైన నిర్మాణాలతో వ్యవహరిస్తుంది.
పూర్తిగా తార్కికమైంది.

28. ''గణితాన్ని ఆలోచనల సమస్యల చరిత్రగా ప్రదర్శించాలి'' అనేదెవరి భావన?
జ. లైబ్నిజ్

29. డేవిడ్ హిల్‌బర్ట్ ప్రకారం గణితం అనేది?
జ. పూర్వ నిర్ధారిత నియమావళుల ప్రకారం ఆడే ఓ ఆట

30. గణిత చరిత్ర అధ్యయనం వల్ల ఉపాధ్యాయుడికి కలిగే ఉపయోగం?
జ. గణితం పట్ల అభిరుచి కలిగించవచ్చు.
అనేక ప్రత్యామ్నాయ పద్ధతులు తెలుసుకునే అవకాశం.
తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా ఉండొచ్చు.

31. గణితంలో స్వీకృతాల ప్రాధాన్యతను గుర్తించిన వాదం?
జ. తార్కిక వాదం

32. 'గణితం తన విశ్వాన్ని తానే నిర్మించుకుంటుంది' అనే భావన ఏ వాదం నుంచి వచ్చింది?
జ. సహజ జ్ఞాన వాదం

33. గణిత శాస్త్రం స్వభావం వివరించని వాదం?
జ. భావ వాదం

34. 'గణిత భావనలు మానవుని ఆలోచనల్లో లీనమై ఉంటాయి' అని అన్నదెవరు?
జ. క్రొనేకర్